RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 17 మంగళవారం సంపుటి : 28 సంచిక : 295



## మాజీ సైనికుల ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు

2లో

# సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోవద్దు



## - డీఎస్పీ నాగరాజు

అగ్ని న్యూస్,మార్కాపురం(డిసెంబర్ 16):

సైబర్ నేరాల తాజా పోకడలు, గంజాయి, డ్రగ్స్ దుర్వినియోగం, మహిళలు, బాలికలపై నేరాలు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డీఎస్పీ నాగరాజు తన సిబ్బందితో కలిసి ఆటోల తో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పట్టణం లోని ప్రెస్ క్లబ్ నుండి ప్రారంభమైన ర్యాలీ కాలేజీ రోడ్డులో గల సెవెన్ హిల్స్ సెంటర్ వరకు కొనసాగింది.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువైపోయాయని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే నానయాతనలు పడవలసి వస్తుందని అన్నారు. మనిషికి గుండె ఎంత అవసరమో చేతిలో మొబైల్ ఫోన్ కూడా అంతే అవసరమని, అటువంటి మొబైల్ లో ఉన్న డేటాను హ్యాక్ చేయడం వల్ల జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. దురాశకు పోయి మొబైల్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దని కోరారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ ర్యాలీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు పట్టణ ఎస్ఐ లు సైదు బాబు,రాజమోహన్,రూరల్ ఎస్ఐ అంకమ్మ రావు,పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు అందె నాసరయ్య, కాశీం, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం దిశగా రెవిన్యూ సదస్సులు



### - రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల, డిప్యూటీ కలెక్టర్

2లో

### మీకోసం కు

# అధికారులు డుమ్మా !

### - అన్నీ తానై వ్యవహరించిన డిప్యూటీ తహసిల్దార్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 16):
మండల తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో

2లో

### నూకసాని చెంతకు

# ఎర్రగొండపాలెం టీడీపీ లొల్లి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 16):

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకసాని బాలాజీ వద్దకు యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ లొల్లి చేరింది. నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం ఒంగోలు లో నూకసాని బాలాజీ ని కలిసి, ఎర్రగొండపాలెం టిడిపి లో

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

17 మంగళవారం , డిసెంబర్ 2024

## మాజీ సైనికుల ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 16):

జై జవాన్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విజయ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 1971 డిసెంబర్ 16 న భారతదేశం, పాకిస్తాన్ తో తలపడి విజయాన్ని సాధించినందుకు గాను విజయ్ దివస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాకిచర్ల శేషసాయి, ఉపాధ్యక్షుడు సతికల రామకృష్ణ, కృష్ణయ్య , వెంకట నారాయణ రెడ్డి, వెంకటరాజు,దర్శనం నాగయ్య, కాశిరెడ్డి, జి వెంకటయ్య మాజీ సైనికులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారం దిశగా రెవిన్యూ సదస్సులు

మొదటి పేజి తరువాయి



అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 16): గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా రెవిన్యూ సదస్సులు కొనసాగుతున్నాయని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. గిద్దలూరు మండలం, కొమ్మునూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన రెవిన్యూ సరస్సులో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని, ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో రైతాంగం ఎదుర్కొన్న అనేక సమస్యలను రెవెన్యూ సదస్సులద్వారా పరిష్కారం చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్, మండల తహసిల్దార్ ఆంజనేయ రెడ్డి, స్థానిక సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## నూకసాని చెంతకు ఎర్రగొండపాలెం టీడీపీ లొల్లి

జరుగుతున్న పరిణామాలు, పార్టీ కి జరుగుతున్న ఇబ్బందులను తెలియజేశారు. నాయకుల, కార్యకర్తల మనోవేదనను హైకమాండ్ దృష్టిలో ఉంచాలని కోరారు. పార్టీలో జరుగుతున్న ఇబ్బందులను, నియంత నిర్ణయాలను గురించి జిల్లా నాయకత్వానికి తెలిసి ఇన్ని రోజులు మౌనంగా ఉండటం మంచిది కాదు అని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. వన్ సైడ్‌రాజకీయాలకు స్వస్తి చెప్పి ఇక్కడ జరుగుతున్న ఇబ్బందులను,కార్యకర్తల మనోవేదనను హై కమాండ్ కు తెలపాలని పలువురు టీడీపీ నాయకులు కోరారు.

## మీకోసం కు అధికారులు డుమ్మా !

మొదటి పేజి తరువాయి

డిప్యూటీ తహసిల్దార్ నలగాటి మల్లికార్జున నాయుడు పాల్గొని అర్జీలను స్వీకరించారు. మీకోసం కార్యక్రమానికి మిగతా అధికారులు ఎవరూ హాజరు కాకపోవడంతో డిప్యూటీ తహసిల్దార్ మాత్రమే హాజరయ్యి మిగిలిన అర్జీలు స్వీకరించి వారికి వివరణ ఇచ్చి త్వరగాపరిష్కరిస్తామని తెలియజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం మీకోసం ప్రోగ్రామ్ నిర్వహిస్తుంటే యర్రగొండపాలెం మండలంలోని అన్ని శాఖల అధికారులు ఎవ్వరికివారే యమునా తీరే అన్నట్లుగా మీకోసం కార్యక్రమం నడుస్తుంది. ఉన్నతాధికారులు ఈ విషయాన్ని గమనించి, తదుపరి జరిగే మీకోసం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొనేలా చూడగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

# విద్యుత్ వినియోగం లో పొదుపును పాటిద్దాం

**- సబ్ కలెక్టర్ త్రివినాగ్**




అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 16):

ప్రతి కుటుంబం విద్యుత్ ను పొదుపుగా వినియోగించి, దేశాభివృద్ధికి పాటుపడాలి అని మార్కాపురం సబ్ కలెక్టర్ త్రివినాగ్ సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా మార్కాపురం విద్యుత్ అధికారులు ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగును ఇద్దాం అంటూ సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ త్రివినాగ్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. తర్లు పాడు రోడ్డులోని కరెంట్ ఆఫీస్ నుండి కంభం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా ప్రజలకు విద్యుత్ పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు లైన్ మాన్ లు తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్ నిర్మాణానికి భూమి పూజ



అగ్ని న్యూస్, పెద్దారవీడు (డిసెంబర్ 16):

మండలం లోని దేవరాజు గట్టు గ్రామ పంచాయతీలో సోమవారం టిడిపి నాయకులు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్ నిర్మాణం జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఈ వీధిలో ప్రజలు రాకపోకలు సాగించడానికి చాలా ఇబ్బంది పడే వారని వాటిని గుర్తించి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు సహకారంతో ప్రారంభమైన కార్యక్రమంలో సిమెంట్ రోడ్ రాబోతుందని గుర్తు చేశారు.గ్రామంలో ఇంకా మిగిలిన రోడ్లను గుర్తించి వాటిలో త్వరలో సిసి రోడ్డు నిర్మాణాలు పూర్తి చేస్తామని తెలిపారుపల్లె పండుగ కార్యక్రమంలో మొదలైన ఈ సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయించి ప్రజలకు మేలు చేకూర్చేలా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గంగరాజు, ఎంపీటీసీ దండా వెంకటేశ్వర్ రెడ్డి, ఏఈ ఆదిరెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళీమోహన్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# అర్బన్ సీఐ సురేష్ ను సత్కరించిన ఖాదర్ వలి సాహెబ్ దర్గా కమిటీ




అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 16):

ఈనెల 9,10 వ తేదీన జరిగిన ఖాదర్ వలి స్వామి 173 వ ఉరుసు కు వేల సంఖ్యలో భక్తులు వచ్చి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. దర్శనం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శనం సజావుగా జరిగేందుకు గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ ఎన్నడు లేని విధంగా చర్యలు చేపట్టారు. ప్రతి కూడలిలో పోలీసు సిబ్బందితో భారీకేడ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్ మళ్లించి, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ సురేష్ ను, దర్గా కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

# డీఆర్వో ఓబులేసు ను కలిసిన శాసనాల



అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 16):

జిల్లా రెవిన్యూ ఆఫీసర్ (డి ఆర్వో) బంగి ఓబులేసు ను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్ లో ఉన్న రెవిన్యూ సమస్యలను పరిష్కరించాలని డిఆర్వో ఓబులేసు ను శాసనాల వీరబ్రహ్మం కోరారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

# పంచాయతీ విధులు, బాధ్యతల పై సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీలకు అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 16):

మండలంలోని పంచాయతీ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన విధులు, బాధ్యతలు తెలుసుకున్నప్పుడే గ్రామాలను అభివృద్ధి పథం వైపు నడిపించ వచ్చునని ఎంపీడీవో జాన్ సుందరం పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవో ఆదేశాల మేరకు ఎంపీడీవో జాన్ సుందరం అధ్యక్షతన జరిగిన మండలంలోని సర్పంచులు,పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బంది, మండల అధికారులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 16,17 వ తేది రెండు రోజులు పాటు సర్పంచులకు, పంచాయతీ సెక్రెటరీలు, సచివాలయ సిబ్బందికి నిర్వహిస్తారు. మరో రెండు రోజులు 18,19 వ తేదీన మండల స్థాయి అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం పంచాయతీరాజ్ చట్టం మేరకు భాద్యతలు, అధికారాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ కే జి ఎస్. రోజ, గ్రామ పంచాయతీల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయం లో సుస్థిర అభివృద్ధిపై సమావేశం




అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 16):

మండల కేంద్రమైన తర్లుపాడు లో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి అధ్యక్షతన ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, మండల స్థాయి అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపిఓ ఆర్డీ టీ సుకుమార్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్డిజి) అనేవి, 2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపుమాపడానికి, సమస్త విశ్వ శ్రేయోసమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, సురక్షితమైన ప్రపంచాన్ని రూపొందించ డానికై తీసుకొన్న ఒక దృఢమైన, సార్వత్రిక ఒప్పందము. మన ప్రపంచమును రూపాంతరం చేయుటలో ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, 169 నిర్దేశిత లక్ష్యాలు ఒక భాగం. సుస్థిర అభివృద్ధి కొరకు 2030 ఎజెండా అని పెరుగుతున్న అసమానతలు, వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం అనేవి పురోగతికి ముప్పు కలిగించే ఆందోళనల అంశాలు అని అధికారులు తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి ఈ సవాళ్లను మరింత దిగజార్చిందని, ఈ మహమ్మారి మొత్తం 17 లక్ష్యాలను ప్రభావితం చేయడంతో పాటు ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక, సామాజిక, పర్యావరణ సవాళ్ల పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెప్పిందన్నారు. ఆసియా వంటి కొన్ని ప్రాంతాలు ఆ సమయంలో గణనీయమైన ఎదురుదెబ్బలను ఎదుర్కొన్నాయి. పేదరిక నిర్మూలన, ఆకలి బాధలను నిర్మూలించి ఆహార భద్రత కల్పనపై దృష్టి సారించే విధంగా ముందుకు నడిచేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల అధికారులు,సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం





**- శభాష్ ఎస్ఐ అంటున్న మండల ప్రజలు**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 16):

మండలంలో నాటు సారా, బెల్ట్ షాపుల నిర్వాహకులు, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తన దృష్టికి వస్తే వెంటనే చర్యలు చేపడుతున్నారు పెద్దారవీడు ఎస్సై అనిల్ కుమార్. ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కు పాదము మోపుతూ మండల ప్రజల మన్నలను పొందుతున్నారు.దానిలో భాగంగా సోమవారం కలనూతల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పెద్దారవీడు ఎస్సై తన సిబ్బంది, ఎస్బి ఏ ఎస్ ఐ మాల్యాద్రి తో కలిసి కలనూతల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయి కి ఉపయోగించే సుమారు 600లీటర్లు బెల్లం ఊట ను ధ్వంసం చేశారు. గతంలో కూడా రెండుసార్లు 800 లీటర్ల నాటు సారాయి ఊట ను ధ్వంసం చేశారు. ఇప్పటి వరకు మొత్తంగా 1400 లీటర్లునాటు సారాయి పీపా లను పెద్దారవీడు ఎస్సై ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలను పూర్తిగా నిర్మూలిస్తామని, ఇంకా ఎక్కువగా నిఘా పెట్టి, తయారీదారులు ఎవరనేది గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తెలియజేశారు.

# రోలుగుంపాడు లో రెవిన్యూ సదస్సు




అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 16):

మండలం లోని రోలుగుంపాడు గ్రామం లోతహసీల్దార్ యూ విజయ భాస్కర్ అధ్యక్షతన సోమవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రోలుగుంపాడు లో ఎక్కువగా భూమి కావాలని అర్జీలు వచ్చాయని తెలిపారు. రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు వచ్చాయని, మొత్తం 22 అర్జీలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల సర్వేయర్ సురేష్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీ రెడ్డి, వి ఆర్ ఓ ఖాసీం వలి, వి ఆర్ ఓమస్తానయ్య, సర్వేయర్ లు రవీంద్ర రెడ్డి,మణికృష్ణ,సచివాలయ సిబ్బంది రఫీ,టిడిపి నాయకులు దాసు,వెంకటేశ్వర్లు, నాగరాజు, కేశవులు పాల్గొన్నారు.

**ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :**

# కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విజయ్ దివస్ వేడుకలు





అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 16):

స్థానిక కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం విజయ్ దివస్ వేడుక నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్నా క్రిష్ణ చైతన్య విజయ్ దివస్ ప్రాశస్త్యం గరించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు విజయ దివాస్ గురించి వివరించామని, అలానే కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఇండియన్ ఆర్మీ గురించి ప్రజెంటేషన్ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజనీ కుమార్,ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విలేకరులపై జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలి

**- ప్రెస్ క్లబ్ అసోసియేషన్ నేతల డిమాండ్**



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 16):

విలేఖరుల పై జరుగుతున్న అమానుష దాడులను ఖండిస్తూ, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ నేతలు డిమాండ్ చేసారు. జర్నలిస్టులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తూ యర్రగొండపాలెం ప్రెస్ క్లబ్ అసోసియేషన్ అధ్వర్యంలో సోమవారంనిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం అసోసియేషన్ తరుపున స్దానిక డిప్యూటి తహశీల్దార్ నలగాటి మల్లిఖారు?న నాయుడు కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకర్ల కోటయ్య , కార్యదర్శి రియాజ్ , ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్ , గౌరవ అధ్యక్షులు సర్దార్ , చంద్రశేఖర్, కోశాధికారి పొట్టిరవి ,లాలు బొర్రరెడ్డి ,కోటీ తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటకశాఖ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని సన్మానించి బీసీ సంఘ నాయకులు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 16):

పర్యాటకశాఖ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ని, ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజక వర్గంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు ఘనంగా సత్కరించి నియోజకవర్గం లో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో బీసీ భవనం స్థలం మంజూరు కొరకు భవన నిర్మాణానికి సహకరించాలనీ కోరారు. అలాగే బీసీ సామాజిక వర్గానికి నిరుద్యోగులకి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు, బీసీ నాయకులు కంచర్ల సత్యనారాయణ, నియోజకవర్గం అధ్యక్షులు యాపర్తి వీరయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బట్టపోతుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎడవల్లి రామయ్య, మండల అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య, సమన్వయ కమిటీ చైర్మన్ జిడ్డు వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి ముటుకూరు వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు సుబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గజ్జ వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహ అధ్యక్షులు చల్లా బ్రహ్మయ్య, బీసీ నాయకులు మల్లికార్జున చారి, బీసీ యువజన సంఘం నాయకులు బట్ట పోతుల పెద్ద లక్ష్మయ్య, సారధి, మల్లికార్జున, నార్నపాటి శ్రీనివాస్, బీసీ నాయకులు పాల్గొన్నారు.



# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శశికీర్తి కి ఘన సన్మానం

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 16):

ఇన్స్టాగ్రామ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ నటుడు, మాజీ డి ఆర్ యు సి సి మెంబర్ ముమ్మడి నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం ఎన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ట్రస్ట్ చైర్మన్ శశి కీర్తి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎన్ రెడ్డి, తిరు, ఆర్కే బాబు, లీలా, నాగమణి, ప్రకాష్, జూనియర్ నాగార్జున, తోట రాఘవ, బాలకృష్ణ, అన్వర్ హుస్సేన్, ఇంస్టాగ్రామ్ ఫ్రెండ్స్ పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth
17 మంగళవారం , డిసెంబర్ 2024

# మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పునఃప్రారంభించాలి



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 16): మెడికల్ కాలేజీ అవసరాన్ని, ప్రాధాన్యతను గుర్తిస్తూ ప్రభుత్వానికి సబ్ కలెక్టర్ రిపోర్టును వెంటనే పంపించాలని సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సోమయ్య మాట్లాడుతూ నిలిపివేసిన మెడికల్ కళాశాల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని , డాక్టర్ల బదిలీలను నిలుపుదల చేయాలని ఆయన అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రకాశం జిల్లా కేంద్రంగా ఉన్న మార్కాపురంలో నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయటం, కళాశాలకు అనుబంధంగా ఉన్న సర్వజన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లను బదిలీ చేయటాన్ని ఆయన వ్యతిరేకించారు. పశ్చిమ ప్రకాశం ప్రజలకు ఉచిత వైద్యం అందని ద్రాక్ష పండులా ఉందని, తీవ్రమైన జబ్బుల బారిన పడిన రోగులు వైద్యం కొరకు వందల కిలోమీటర్ల దూరంలోని కర్నూలు, గుంటూరు, హైదరాబాదు ఒంగోలు ప్రాంతాలకు తీవ్రమైన వ్యయ, ప్రయాసలకోర్చి వెళుతున్నారన్నారు . ప్రయాణంలోనే ప్రాణాలు వదులుతున్న దయనీయమైన పరిస్థితి కొనసాగుతున్నదని అన్నారు. మార్కాపురంలో ఉన్న జిల్లా ఆసుపత్రిలో నిరంతరం వైద్యుల, కొరత మందులు కొరత వల్ల వైద్యం పేదలకు అందుబాటులో ఉండటం లేదు. పెద్ద సంఖ్యలో ఉన్న దళితులు, గిరిజన ప్రజలకు వైద్యం అందక బ్రతుకు భారంగా నడుస్తున్న పరిస్థితులు కొనసాగుతున్నాయి. సబ్ కలెక్టర్ మార్కాపురం ప్రాంతానికి కల్ కాలేజీ అవసరాన్ని గుర్తించి ప్రాధాన్యతను వివరిస్తూ ప్రభుత్వానికి వెంటనే రిపోర్టు పంపించాలని ఆయన అన్నారు. మెడికల్ కళాశాల నిర్మాణాన్ని నూతనంగా ఏర్పడిన టిడిపి కూటమి ప్రభుత్వం నిర్మాణాన్ని నిలిపి వేయటం, డాక్టర్లను బదిలీ చేయటం వంటి చర్యలు మానుకోవాలని ఆయనప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వార్కాపురంలో నడుస్తున్న జిల్లా ఆసుపత్రి స్థానంలో మెడికల్ కళాశాల సిబ్బంది నియామకంలో భాగంగా పెద్ద సంఖ్యలో డాక్టర్ల నియామకం జరిగింది .ఫలితంగా జిల్లా ఆస్పత్రి నడుస్తున్న కాలంలో 300 గా ఉన్న ఓపి మెడికల్ కళాశాల డాక్టర్లు ఎద్ద సంఖ్యలో రావడం వల్ల ఓపి ఒక్కసారిగా 700 పైగా చేరింది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ జపం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఆధీనంలో నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాలను నిలుపుదల చేయటం,భవిష్యత్తులో ప్రైవేట్ భాగస్వామ్యంతో కళాశాలను నడుపుతామని ప్రకటించడం అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రకాశం ప్రజలకు ఉచిత వైద్యం దూరం చేయడమే అవుతుందని ఇటువంటి చర్యలు ప్రభుత్వం మానుకోవాలని పేదలకు వైద్యం అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. లేనిచో కలిసొచ్చే పార్టీలతో పోరాటాన్ని వృద్ధుతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, నాయకులు పి రూబెన్, జవ్వాజి రాజు, షేక్‌నన్నేసా, జే.నాగరాజు, కాశయ్య,వై సురేష్ కుమార్, కట్ట సుబ్బారావు, పొదిలి మల్లికార్జున, వై ఏసేబు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాలలో చోరిలకు పాల్పడుతున్న దొంగలు అరెస్టు





- రూ 15, 50,000 విలువ కలిగిన సొత్తు స్వాధీనం
- కేసుల్లో ప్రతిభ కనపరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ దామోదర్

అగ్ని న్యూస్, ఒంగోలు (డిసెంబర్ 16):

దేవాలయాల లో దొంగతనాలు చేస్తున్న ముఠాను ప్రకాశం జిల్లా పోలీసులుఅరెస్టు చేశారు. దొంగల వద్ద నుండి 15, 50,000 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, స్వీయ పర్యవేక్షణలో, ఒంగోలు ఎస్‌డిపిఓ రాయపాటి శ్రీనివాస రావు నిర్దేశంలో, ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ బాబు, వారి సిబ్బంది, నాగులుప్పల పాడు ఎస్సై బి.శ్రీకాంత్, వారి సిబ్బంది హెచ్ సి 599 ఎస్‌వి కిశోర్ బాబు, పిసి 450 పి రాఘవులు, 3650 డి లక్ష్మి నారాయణ, 3628 డి. తిరుపతిరెడ్డి, హెచ్ జి 433 పి మణికంఠ ల సహాయంతో  నేరస్తుల్ని పట్టుకున్నారు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట గ్రామానికి చెందిన కాకినాడ కృష్ణరావుఉరఫ్ రామకృష్ణ,(తండ్రి ఆదినారాయణ) ను సవర సిపన్య, రవి తండ్రి ఈశ్వ  ఈశ్వర్, శ్రీకాకుళం జిల్లా, సవర బొగేష్ తండ్రి మంగయ్య, శ్రీకాకుళం జిల్లా,బత్తిని శ్రీకాంత్, తండ్రి యాదగిరి అనే ముద్దాయిలను అరెస్టు చేసి స్పెషల్ ఎక్సైజ్ కోర్టు ఒంగోలు వద్ద హాజరు పెట్టగా వారు ప్రస్తుతం ఒంగోలు జిల్లా జైలు నందున్నారు. నాగులుప్పలపాడు మండలములో గల చదలవాడ, బి. నిడమానూరు  గ్రామములోని రఘు నాయక స్వామి మరియు సాయి బాబా దేవాలయాలలో జరిగిన దొంగతనము కేసులలో దొంగ సొత్తు స్వీకరించిన కాకినాడ కృష్ణారావు అను నతని సోమవారం అరెస్టు  చేశారు. ఆదివారం,కాకినాడ కృష్ణరావు శ్రీకాకుళం నుండి రైలు నంబర్ 12839 హౌరా జంక్షన్ నుండి చెన్నై సెంట్రల్ రైలు లో  చెన్నై కు దొంగ సొత్తు తో వెళ్తున్నాడని సమాచారం మేరకు సదరు ముద్దాయిని అదుపులోకి తెసుకొని చదలవాడ కేసులో 5 కేజీల వెండి ముద్ద మరియు 400 గ్రాముల హారతి పళ్ళెం, 4 గ్రాముల  బంగారు మంగళసూత్రము బి. నిడమానూరు కేసులో 9 కేజీ ల వెండి ముద్దను, వినాయక స్వామి వెండి విగ్రహం, దత్తాత్రేయ స్వామి విగ్రహములనుమొత్తం 15 లక్షలు 50 వేలు విలువ కలిగిన షుమారు15 కేజీల వెండి, 4 గ్రాముల బంగారం ను స్వాధీనము చేసుకున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. వీటిని కాకినాడ కృష్ణారావు అనే అతనికి అమ్మారని ఎస్పీ దామోదర్ తెలిపారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన ఎస్ఐ శ్రీకాంత్ ను,ఇతర సిబ్బంది ని ఎస్పీ దామోదర్ అభినందించారు



తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం

లో పెట్టుబడి తో..

## మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)